ప్రజాశక్తి
బుధవారం 12 మార్చి 2025



బహిరంగ ప్రదేశాల్లో చెత్త వస్తే జరిమానా

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకే వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగరంలోని 51వ డివిజన్ ఎబి ఎస్ కాంపౌండ్, అరవపాలెం, దండు వారి వీధి, కొవూరి పాలెం, రైల్వే ఫీడర్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. చెత్త సేకరణ వాహనాల ద్వారా ప్రతి ఇంటి నుంచి వ్యర్థాలను సేకరించాలని, ఎబిఎస కాంపౌండ్ ప్రాంగణంలో చెత్త వేస్తున్న వారిని గుర్తించి, అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ప్రకాష్ ఉన్నారు.

పేదల గృహాలకు ప్రభుత్వం చేయూత..!

◆అసంపూర్తి ఇళ్లకు అదనపు ఆర్థికసాయం
◆ఎస్టీలకు రూ.75వేలు, ఎస్సి, బీసీలకు రూ.50వేలు
◆ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
◆75,344 మంది లబ్ధిదారులకు ప్రయోజనం
◆పేదల గృహనిర్మాణం వేగవంతం - కలెక్టర్

కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేదల గృహనిర్మాణానికి ప్రభుత్వం చేయూత నిస్తోంది. ప్రభుత్వం జగన్న గృహనిర్మాణాల పేరుతో ఇచ్చిన నగదు సరిపోక, మధ్యలోనే నిలిచిపోయిన ఇళ్లకు అదనపు సాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జిఒ విడుదల చేసింది. వైసిపి ప్రభుత్వంలో 2019-24 వరకు జగనన్న కాలనీల పేరుతో గృహాలు మంజూరు చేసింది. సిమెంట్, కమ్మి, ఇసుక, కూలీలు ప్రియం కావడంతో అనేక మంది పేదలు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారు. మూడు శ్లాబ్లుగా నిర్మాణం చేసే గృహాలు వివిధ దశలోనే మిగిలిపోయాయి. వీటిని పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా. గృహనిర్మాణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.ఒ.ఆర్టీ నెం.9, తేది.10న ఉత్తర్వులు జారీ చేశారు. .ఎస్సి, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు అత్యంత వెనుక బడిన గిరిజనులకు రూ.లక్ష అదనపు ఆర్థిక సహాయం అందజేయనున్నారు. కొందరు బేస్మెంట్, లెంటల్, శ్లాబ్ స్థాయిలో గృహ నిర్మాణాలు నిలిచిపోయాయి. ఇప్పటికే ఆన్లైన్లో ఈ వివరాలు అధికారులు వద్ద ఉన్నాయి. జిల్లా వ్యాపితంగా 75,344 ఇళ్లకు లబ్ధిచేకూరనున్నట్లు కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇల్లు' ఏర్పరచాలనే దృఢనిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. . పిఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలోని గృహాలకు అదనంగా ఆర్థికసాయం చేస్తారు. అధికారులతో కలిసి లబ్ధిదారులను ప్రోత్సహించి ఆ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పిఎంఎవై (అర్బన్) బిఎల్సీ-1.0, పిఎంఎవై (గ్రామీణ్)-1.0 పి.ఎం.జన్మన్ పథకాల కింద ఇప్పటికే గృహాలను మంజూరు చేసిన లబ్ధిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం రానుంది. ప్రభుత్వం గృహనిర్మాణానికి రూ. 1.50 లక్షలు, పొదుపు సంఘాల ద్వార రూ.30 వేలు కేటాయించారు. ఇప్పుడు దీనికి అదనంగా సాయం చేయనున్నారు. .జిల్లా వ్యాపితంగా ఉన్న హౌసింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులను ఇందుకోసం కేటాయించనున్నారు. ఇందుకోసం లబ్ధిదారులను గుర్తించి నేరుగా ఇళ్లవద్దకు చేరుకొని ప్రోత్సహించి త్వరగా ఇంటినిర్మాణం చేయనున్నారు. బేస్మెంట్, లెంటల్, శ్లాబ్ లెవల్లో ఉన్న అందరికీ ఒకేలా ఇస్తారా, నిర్మాణ స్థాయిని బట్టి ఇస్తారా అనుమానం లబ్ధిదారుల్లో ఉంది.

వెంకటేశ్వరపురంలో అసంపూర్తిగా ఉన్న గృహాలు

రూ.1199 కోట్లు మంజూరు - కలెక్టర్ ఆనంద్

జిల్లాలో అసంపూర్తిగా ఉన్న 75344 ఇళ్లకు రూ.1199.85 కోట్లు నిధులు మంజూరు చేశారని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయం వలన జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలోని ఆత్మకూరులో 8467, కందుకూరులో 6159, కావలిలో 10779, కోవూరులో 8696, నెల్లూరుసిటీలో 6690, నెల్లూరురూరల్ 8400, సర్వేపల్లి 19267, ఉదయగిరిలో 6886 ఇళ్లకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు రూ.1199.85 కోట్లు మంజూరైనట్లు తెలిపారు .వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయిన లబ్ధిదారు లందరూ జూన్ నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసు కునేందుకు ముందుకు రావాలని కోరారు. లబ్ధిదారులందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొని సొంతింటికల సాకారం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. దీంతోపాటు నూతనంగా పిఎంఎవై (అర్బన్) బిఎల్సీ-2.0, పిఎంఎవై (గ్రామీణ్) -2.0, పి.ఎం.జన్మన్ తదితర పథకాల కింద యూనిట్ కాస్టుగా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఎపి అభివృద్ధికి ఏం చేశారు..

పార్లమెంట్లో వేమిరెడ్డి ప్రశ్న

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఎపిలో పారిశ్రామికావృద్ధికి కేంద్రం ఏం సహకారం అందించిందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన పలు ప్రశ్నలను సందించారు. 2024 నుంచి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఏపి ప్రభుత్వం చేస్తున్న కృషికి, కేంద్రం ఏం చేసిందన్నారు. పారిశ్రామికాభివృద్ధికి చేస్తున్న పథకాలు తెలియజేయాలన్నారు.

'మన బడి'ని వేగవంతం చేయండి

అసెంబ్లీలో ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :మనబడి మన భవిష్యత్తు పథకంలో చేపడుతున్న స్కూళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోవూరు ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి కోరారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. జీఓ నెంబర్ 117 రద్దు చేసి పాఠశాల విద్యకు ఊపిరి పోశారని మంత్రి నారా లోకేష్ను అభినందించారు. మన బడి- మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న విద్యాశాఖ మంత్రి లోకేష్కు ప్రశాంతిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

సోమిరెడ్డి.. ఆరోపణలు నిరూపించు..

వైసిపి నేత కాకాణి సవాల్ - నేడు 'యువత పోరు'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తన పై 18 అక్రమ కేసులు పెట్టినట్లు సోమిరెడ్డి అసెంబ్లీలో చెప్పారు.. దాన్ని నిరూపించగలనా అని అన్నారు. 18 కేసుల జాబితాను అసెంబ్లీలో చదివే దమ్ము ఆయనకు ఉందా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో సోమిరెడ్డిని రాత్రంతా పోలీసు స్టేషన్లో ఉంచినట్లు అబద్దాలు చెబుతున్నారని, ఇందులో వాస్తవం లేదన్నారు. పొలాన్ని ఆక్రమించిన కేసులో కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు కేసు పెట్టారన్నారు. సోమిరెడ్డి అనుచరులే అన్నారు. గ్రావెల్ దోచుకున్న వారే గత ఎన్నికల్లో సోమిరెడ్డికి డబ్బులు ఇచ్చారని విమర్శించారు.బుధవారం ఉదయం 10 గంటలకు విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం యువత పోరు పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక విఆర్సి నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని , పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్రెడ్డి

రాజకీయాల్లోకి వచ్చి కోట్లు సంపాదించిన చరిత్ర సోమిరెడ్డిదని, రస్తుం మైన్ లో వాటా ఇవ్వలేదని సోమిరెడ్డి దీక్ష చేశారు తప్ప, అక్రమాలు జరిగాయని కాదన్నారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేసింది

'ఉపాధి' పనులు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల ఎపిఒ, ఇ.సి,టి. ఏ లు,బి. ఎఫ్.టి,ఎఫ్. ఎలకు ఎన్ఆర్ ఇజిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ గంగా భవాని సిఎల్ ఆర్ సి భవనములో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గంగాభవాని మాట్లాడుతూ పలు అంశాలను తెలిపారు. మండలాల వారీగా ఎఫ్.ఎ,టి. ఏ , ఎపివో లను ఫారం ఫండ్స్ గురించి సోక్ పీట్స్, క్యాటిల్ షెడ్స్ లేబర్ టార్గెట్ పై వారాలువారీగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీ లో ఫారం పండ్స్ 100శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.తొలుత కందుకూరు మండలంలోని ఓగూరు, పలుకూరు, గ్రామాలలో క్షేత్ర సందర్శన జరిపి ఫారం పండ్స్ జరుగుతున్న ప్రదేశాలలో కూలీలతో పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. పలుకూరు సచివాలయం లో రైతులకు, గ్రామస్తులకు, ఫారం ఫండ్స్ మీద అవగాహన కల్పించి, ప్లాస్టిక్ నిర్మూలన గురించి అవగాహన కల్పించారు .క్లస్టర్,అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇన్చార్జి జె.బాబురావు , మండల పరిషత్ అభివద్ధి అధికారి కె.రత్న జ్యోతి, ఆయా మండలాల ఉపాధి హామీ పథక సిబ్బంది పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న గంగాభవాని

'యువత పోరు'ను విజయవంతం చేయండి : బుర్రా

ప్రజాశక్తి -కందుకూరు : యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో పోస్టర్ అవిష్కరణ జరిగింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, నిరుద్యోగ యువతకు రూ. 3,000 భతి చెల్లించాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరిం చుకోవాలని నిరసన గళం విప్పే కార్యక్రమం ఈనెల 12న తలపెట్టిన "యువత పోరు" కార్యక్రమ పోస్టర్ను కార్యాలయంలో ఆ పార్టీ ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకులతో కలిసి విడుదల చేశారు.12న నెల్లూరులో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు బుర్రా తెలిపారు. నాయుకులు, కార్యకర్తలు ఉన్నారు.

పోస్టర్ అవిష్కరిస్తున్న బుర్రా మధుసూదన యాదవ్

వైసిపి నిరసనలు హాస్యాస్పదం

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు బెజవాడ ప్రసాద్ విమర్శ

ప్రజాశక్తి-కందుకూరు : ఫీజు రీయింబర్స్మెంటు, వసతి దీవెన డబ్బులు సకాలంలో చెల్లించకుండా 4271 కోట్ల రూపాయలు బకాయిల పెట్టిన జగన్ ఇప్పుడు నిరసనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని, ఐదేళ్లలో గుర్తుకు రాని యువత, విద్యార్థులు జగన్కు సడన్గా గుర్తొచ్చారా అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విమర్శించారు. గతంలో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ ని విద్యా దీవెనగా మార్చి తామేదో కొత్తగా ఈ పథకాన్ని సష్టించినట్లు జగన్ ప్రచారం చేసుకున్నాడన్నారు.

బెజవాడ ప్రసాద్

టిడిపిలో చేరిన 'బూర్సు'

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బూర్సు మాలకొండయ్య టిడిపి చేరారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో బూర్సు టిడినపి తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన బూర్సు మాలకొండయ్య 2007లో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్గా గెలిచి కందుకూరు మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గెలుపు కోసం పనిచేశారు. అయితే బూర్సు మాలకొండయ్య హఠాత్తుగా తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది.కందుకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య పాల్గొన్నారు. నార్నె రోశయ్య బూర్సు మాలకొండయ్య ఇద్దరిదీ పలుకూరు గ్రామమే.



టిడిపిలో చేరుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బూర్సు మాలకొండయ్య

పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కందుకూరు :ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సౌజన్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా టిడిపి నాయకులు కందుకూరులో మంగళవారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. అన్నా క్యాంటీన్, స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలోలో కేక్ కట్ చేసి భోజనాలను ఏర్పాటు చేసినట్లు టిడిపి కందుకూరు పట్టణ అద్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆద్వర్యలో జరిపారు. తొలుత పట్టణంలోని వెంకటనారాయణ బజార్ లో దామా మల్లేశ్వరరావు సొంత నిధులతో అన్నా క్యాంటీన్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మూడు పూటలా ఉచితంగా భోజన ఏర్పాట్లు చేశారు. కోవూరు రోడ్డు లోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేకు కటింగ్ చేశారు. అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు సొంత నిధులతో విద్యార్థుల కు బోజన సాదుపాయం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. చిలకపాటి మధు బాబు, మచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, వడేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, రావూరి రామా కోటయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, సుదీర్, వేణు, శివ, మనోహర్ ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

కొనసాగుతున్న సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు

16వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-నెల్లూరు

ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సిపిఎం జిల్లా వ్యాప్తంగా ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ఈనెల 8వ తేది నుంచి ప్రజాచైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17వ తేది వరకు నగర, రూరల్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని డివిజన్లలో నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలన్నింటిని ఒక నివేదిక రూపంలో రూపొందించి 23 నుంచి 28 వరకు గుర్తించిన ప్రజా సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతులు అందజేస్తామన్నారు. 5,16,11,20,21 డివిజన్ ప్రాంతాలల్లో ప్రజాచైతన్య యాత్ర 4వ రోజు కార్యక్రమాలు చేపట్టారు. 5వ డివిజన్ ప్రాంతంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు బి.పి.నరసింహ,16వ డివిజన్ ప్రాంతంలో ఈ యాత్రలు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, 11వ డివిజన్ ప్రాంతంలో సిపిఎం నగర సభ్యులు పి.సూర్యనారాయణ , 53,54వ డివిజన్లో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, 20,21 డివిజన్ ప్రాంతంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. 16వ డివిజన్ ప్రాంతంలో నిర్వహించిన ఈ ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఈ డివిజన్లో ప్రధానమైన సమస్యలతోపాటు, ట్రాఫిక్ సమస్య, మెడికవర్ వైద్యశాల ప్రాంతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్రావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలల్లో ఒక్క పెన్షన్ పథకం తప్ప మిగిలిన అనేక హామీలు నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. 16వ డివిజన్ సిపిఎం శాఖ నాయకులు కాయంబు శ్రీనివాసులు, ఆ డివిజన్ సిపిఎం శాఖ సభ్యులు పాల్గొన్నారు.

5వ డివిజన్లో.. సిపిఎం ప్రజాచైతన్య యాత్ర నాల్గొవ రోజు కార్యక్రమాన్ని 5వ డివిజన్ ప్రాంతంలోని వైకుంఠపురం ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని ఇంటింటికి వెళ్ళి స్థానిక సమస్యలను సిపిఎం బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు బి.పి నరసింహ చిరంజీవి శాఖ కార్యదర్శి ఏమేలు సిపిఎం నగర కమిటీ సభ్యులు, సుబాను, రియాజ్, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

11వ డివిజన్లో..11వ డివిజన్ ఎన్టిఆర్ నగర్ ప్రాంతంలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం నగర సభ్యులు పి.సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంతం ఏర్పడి ఎన్నో ఏళ్లు అయినప్పటికీ ఇంత వరకు ఈ ప్రాంత నివాసాలకు రిజిస్ట్రేషన్ పట్టాలు ప్రభుత్వం పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. ఎన్టిఆర్ నగర్ , రాయప్పాళెం ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్తో కూడిన పట్టాలు లేవని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రహదారులు సరిగా లేవని, కల్వర్టులు సక్రమంగా లేకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్తంగా తయారైందని విమర్శించారు. 11 డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఆవుల పెంచలయ్య, గోతం మురళీ, నాయకులు కె.బాబు, బి.వెంకటేశ్వర్లు, కత్తి చిన్నా, పి.రవి, నాగరాజు, పి.శ్రీనివాసులు ఉన్నారు.

53,54 డివిజన్లలో... 53,54 వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం వాటర్ ట్యాంక్ ఏరియాలో (శాంతినగర్) జనార్ధన్ కాలనీ ప్రాంతాలల్లో మంగళవారం ఉదయం ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని సిపిఎం కార్యకర్తలు నాయకులు నిర్వహించారు. సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. నగరంలో పలుచోట్ల ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్రల కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు అనేక సమస్యలు ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, శాఖా కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు బయన్న, రవి, దస్తగిరి, జాఫర్, అల్లాబక్షు, ఖాదర్,కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

20,21డివిజన్లలో.. రూరల్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలో ఆయా ప్రాంతాల సిపిఎం శాఖల సహకారంతో ప్రజాచైతన్య యాత్ర నిర్వహిస్తున్నారు. మంగళవారం రూరల్ పరిధిలోని ప్రజా సమస్యలపై 20,21 డివిజన్ లో ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు దోమల సమస్య, ఇళ్ల పట్టాల సమస్య, కొండాయపాలెం గేట్ బాక్స్ టైప్ బ్రిడ్జి సమస్య, ఇంటి స్థలాల సమస్య, డ్రైనేజీ సమస్య, సిపిఎం బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్ళి పరిష్కారిస్తామని మాదాల వెంకటేశ్వర్లు తెలిపారు. 20 డివిజన్ కార్యదర్శి ఎన్. రమణయ్య, 21 డివిజన్ కార్యదర్శిలు సిహెచ్. రత్నం, ఆర్టీసీ శ్రీనివాసులు, పార్టీ సభ్యులు, శ్రీను,ఆర్. మోహన్, డి. శ్రీనివాసులు, ఆర్టీసీ రమణయ్య, రమణ,ఎం. గురవయ్య, దేవ సహాయం ఉన్నారు.

25వ డివిజన్లో : సిపిఎం- ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా రూరల్ నియోజకవర్గం పరిధిలోని 25 వ డివిజన్ బుజబుజ నెల్లూరు, భగత్ సింగ్ కాలనీ ప్రాంతంలో ఆ ప్రాంత సిపిఎం శాఖ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంటి పన్నులు, కొళాయి పన్నులు క్రమబద్ధీకరణ పేరుతో భారీగా పెంచుతున్నారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాంటు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్, శాఖ కార్యదర్శి కష్ణమూర్తి , యు శ్రీనివాసులు, కె రవి , టి శ్రీనివాసులు. ప్రసాద్ ఉన్నారు.

20,21వ డివిజన్లలో..

మండలిలో గళం విప్పిన 'తూమాటి'

ప్రజాశక్తి-కందుకూరు : శాసన మండలి సమావేశాల్లో ప్రోత్సాహకాలు, భారీ పరిశ్రమలపై తూమాటి మాధవ రావు మంగళవారం మాట్లాడారు.. ఎంఎస్ఎంఇ లలో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇచ్చే విధంగా గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వము జీఒ తీసుకొచ్చిందని అందువల్ల గత ఐదు సంవత్సరాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని మాధవరావు అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము స్థానికులకు పరిశ్రమలలో 75శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలను స్థానికులకి కోనసాగిస్తుందా లేదా అని శాసన మండలిలో ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు ప్రశ్నంచారు. కందుకూరుకి సమీపంలో నిమ్జ్ కి భూములు గుర్తించారని దానిని ఈ ప్రభుత్వం చర్యలు తీసుకంటే ఉపాది అవకాశాలు పెరుగు తాయన్నారు. తక్కువ ధరలకే నిమ్జ్ ప్రాంతంలో భూములు లభిస్తాయని మాధవరావు సూచించారు.వైసిపి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో పరిశ్రలు వచ్చాయని తెలిపారు. మాధవరావు మాట్లాడుతున్న సందర్భంలో రామాయపట్న పోర్టు వద్ద పేరుమిల్లు రాకుండా వైసిపి ప్రభుత్వ వెల్లగోటిందని టిడిపి సభ్యులు అనడంతో సభలో వాదోపావాదాలు జరిగాయి.

మండలిలో మాట్లాడుతున్న తూమాటి

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్

మండలంలోని చిమిడిదిపాడు, పొట్లూరు రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవి కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామ నాయకులు, రైతులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో గంధర్వ గిరిజన కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర జరిగింది. గిరిజనులు తమ ప్రధాన సమస్యలను సిపిఎం బృందం దృష్టికి తీసు కొచ్చారు. గిరిజన కాలనీలో శ్మశాన స్థలం లేక అవస్థలు పడుతున్నామని తెలిపారు. గిరిజన సంఘములో ఒకే గుడిసెలో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఆధార్ కార్డులు రేషన్ కార్డులు లేనందున ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నామని వాపోయారు. గుడ్లూరు మండలం ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు కార్యదర్శి కొట్టే వెంకయ్య ఐద్వా కార్యదర్శి సుంకర విజయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గిరిజనులు పొట్లూరి తిరుమలరావు కొమరగిరి వెంకటేశ్వర్లు చలంచర్ల రంగయ్య పొట్లూరు మల్లికార్జున గిరిజన మహిళ లు అనుష లావణ్య కోటమ్మ తులసి కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

సమస్యలుతెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి -గుడ్లూరు :అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోరుతూ సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గుడ్లూరు తహాశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీకార్యకర్తలు మంగళవారం ధర్నా నిర్వహించారు. గత ఎన్నికల్లో అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ చలో విజయవాడ చేపట్టిన అంగన్ వాడీలపై నిర్బంధం ప్రయోగించడాన్ని ఖండించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచి అంగన్వాడీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 10 డిమాండ్లతో కూడిన వినతిపత్రం డిప్యూటీ తహాశీల్దార్ విజయకుమార్కు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ కె పద్మజ అమర గీత ర్మల శివలీల సుధా జ్యోతి ధనలక్ష్మి మరియా శ్రీదేవి సునీత జయమ్మ రాధా ఎస్కే కాజావి పాల్గొన్నారు వీరనారాయణమ్మ భూలక్ష్మి పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

'బుర్రా' పరామర్శ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ వైసిపి నాయకులు ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ (బాబు) తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరులోని వారి స్వగ్రహానికి వెళ్లి బాబు మంగళవారం పరామర్శించారు. మనోధైర్యం తెలిపారు. అనంతరం వైసిపి సీనియర్ మహిళా నాయకురాలు తలారి ప్రసన్నకుమారి ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. ఆమె మతికి సంతాపంగా బుర్రా.మధుసూదన్ యాదవ్ ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రసన్నకుమారి కుమారుడు,కుమార్తెను పరామర్శించారు. జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, సీనియర్ నాయకులు గణేశం గంగిరెడ్డి, పాశం కొండయ్య, పెయ్యల వెంకటరమణయ్య, శ్రీరామ కుమారస్వామి ఉన్నారు.

ఎహిళా నాయకురాలి కుటటుంబాన్ని పరామర్శించిన బుర్రా

విద్యుత్ సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ పాము రోడ్డులోని తిరుమల ఫంక్షన్ హాలులో విజయవాడ సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ ,ఒంగోలు సూపరింటెండెంట్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల అదాలత్ , అవగాహన సదస్సు జరిగింది. కందుకూరు డివిజన్లోని వివిధ మండలాల నుండి 12 అర్జీలు వచ్చాయి. అందులో 9 కంప్లైంట్ లు అక్కడకక్కడే పరిష్కరించారు. 3 కంప్లైంట్లు లైన్ వర్క్ ఇన్వాల్వమెంట్ ఉన్నందువలన ఒక 15 రోజులు వ్యవధి ఇచ్చారు. కందుకూరు డివిజన్లోని అందరూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మానుయేల్

విద్యార్థి దశలోనే అవగాహన

ప్రజాశక్తి-కావలి
విద్యార్థి దశలోనే మానవునికి ప్రాణదాయమైన రక్తం, రక్తంలోని గ్రూపులు, రక్తలేమికి కారణాలు, రక్త సంక్రమిత వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ వైద్యాధికారిణి డాక్టర్ రమ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు, తలసేమియా వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య మాట్లాడుతూ విద్యార్థులలో రక్తలేమి లక్షణాలు కనిపిస్తే ఉపాధ్యాయులు తమకు సమాచారమివ్వాలని, తాము వారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి, తలసేమియా, హీమోఫిలియా వ్యాధి ఉన్న వారిని గుర్తించి ఉచితంగా చికిత్స అందిస్తామన్నారు. ప్రతీ విద్యార్థి తమ రక్తగ్రూపు తెలుసుకుని, రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని ఆమె వివరించారు. కార్యక్రమంలో 140మంది విద్యార్థులకు రక్తగ్రూప్ పరీక్షలు నిర్వహించి, గుర్తింపు కార్డును అందజేశారు. కార్యక్రమంలో తలసేమియా డేకేర్ సెంటర్ కన్వీనర్ కె.హరినాథ రెడ్డి, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి జి.హరినాథ్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ వి నీరజ, ఆరోగ్య కార్యకర్తలు జి.విజయ లక్ష్మి, డి.సుజాత, ఎస్.గాయత్రీ, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది డి.పద్మావతి, జె.వి.శేషమ్మ, సునీల్, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

జొన్నపంటలో క్షేత్ర దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని కంపసముద్రం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం జొన్న పంటలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సంవత్సరం కంపసముద్రం గ్రామంలో వంద ఎకరాల నంద్యాల తెల్ల జొన్న – 5 (ఎన్ టి జె -5) రకం కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారి సహకారంతో రైతులు ఈ రకం యొక్క సంతృప్తి చెంది దిగుబడి బాగుందని హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో జొన్న వేసుకునే రైతులు ఈ రకాన్ని వేసుకొని మంచి లాభాలు పొందాలని కృషి విజ్ఞాన కేంద్రం, సమన్వయకర్త డాక్టర్ జి.లలితశివజ్యోతి తెలిపారు. మినుము, పెసర, శనగ పంటలకు ప్రత్యామ్నాయంగా జొన్నపంట తక్కువ ఖర్చుతో మంచి లాభాలు చేకూరుస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె.లెనిన్‌కుమార్ రెడ్డి తెలియజేశారు. జొన్నలో ముఖ్యంగా నంద్యాల తెల్ల జొన్న-5 మంచి అనువైన రకమని ఎకరాకు సుమారు 18–20 క్వింటాళ్ల దిగుబడినిస్తుందని తెలిపారు. దాదాపు 95–100 రోజులకు కోతకు వస్తుందని, బెట్టను తట్టుకుంటుందని, గింజ, చొప్ప నాణ్యంగా ఉంటుందని, హైబ్రిడ్ రకం కాదు కనుక ఇదే విత్తనం నిల్వ చేసుకొని మరల వచ్చు సీజన్లో విత్తుకోవచ్చని మండల వ్యవసాయాధికారి సి.రామ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.లోకేష్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.శ్రావణి పాల్గొన్నారు.

నృత్య కళాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి
కావలి నియోజకవర్గం బిలకూట క్షేత్రం కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగిరెడ్డి లిఖిత శిష్యులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రదర్శించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శన అనంతరం చిన్నారులను ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి అభినందించారు. కళలను మరింత ముందుకు తీసుకొని వెళ్లి కావలికి మరింత పేరు తీసుకురావాలని నాట్య గురువు గంగిరెడ్డి లిఖితకు తెలిపారు. శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ఎంతో అద్భుతంగా ఉందని తెలిపారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. నాట్య గురువు గంగిరెడ్డి లిఖిత మాట్లాడుతూ తమకు ఈ చక్కని అవకాశాన్ని కల్పించిన ఎంఎల్ఏ దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి – శ్రీదేవి దంపతులకు, ఆలయ ఇఒ అరవ రామకృష్ణకు, ఎర్ర మాల్యాద్రికి అలాగే నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలను డొనేట్ చేసిన శివప్రసాద్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి.శివప్రసాద్ - జయంతి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

14న గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
ఎఎస్ పేటలోని హజరత్ మీర్జా మహమ్మద్ హుస్సేన్ బేగ్ ఉర్ఫ్ వస్తాద్ బాబా 57వ గంధ మహోత్సవాన్ని 14వ తేదీన జరుగునని మేనేజ్మెంట్ రహమత్ అలీ పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ తేదీ శుక్రవారం గంధ మహోత్సవం, 15వ తేదీ ఉరుసు, 16వ తేదీ తహలీల్ ఫాతిహా నిర్వహించడం జరుగుతుందని కావున భక్తులు పాల్గొనాలన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ఎఎస్‌పేటలోని హజరత్ శ్రీశ్రీశ్రీ మీర్జా అలీ బిగ్ స్వాములవారి 23వ గంధమహోత్సవము 12వ తేదీ బుధవారం రాత్రి జరుగునని దర్గా నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు మొగల్ షానవాజ్ మాట్లాడుతూ 12వ తేదీ రాత్రి 10.30గంటలకు మొగల్ పీ నవాజ్ ఇంటి నుండి గంధ కలశం ఫకీర్ జరబులతో, విద్యుత్ కాంతులతో, బాణాసంచా వెలుగులతో హజరత్ గారి గంధం బయల్దేరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు మొగల్ నన్నే అహ్మద్, మహమ్మద్ షకీల్ అహ్మద్, మీర్జా బేగ్ వంశీకుల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-సీతారామపురం
మండలంలోని బాలయపల్లి, అయ్యవారిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి తెలిపారు. సాగులో ఉన్న మొక్కజొన్న పంటను పరిశీలించారు. మొక్కజొన్నలో పెనుబంక, నివారణ లీటరు నీటికి 2 గ్రాముల అసిఫేట్ పిచికారి చేయాలని సూచించారు. లద్దెపురుగు నివారణకు లీటరు నీటికి 0.5 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారి చేయాలన్నారు. తర్వాత అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామసభలో మాట్లాడుతూ [illegible] గురించి వివరించారు. రైతులు పట్టా భూములు కలిగిన వారు రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విఎఎలు స్వప్న, సరేంద్ర, వెటర్నరీ అసిస్టెంట్ శ్వేత, రైతులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని పాములపల్లి సుబ్బరాయుడు స్వామి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం హుండీని పగలగొట్టి నగదును పట్టుకెళ్లారు. హుండీలో సుమారు రూ.20వేల నగదు ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు.

కళ్లను కాపాడుకోండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
శరీర భాగాలు అన్నింటిలో కళ్ళు ప్రధానమైన మని వాటిని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా కాపాడుకోవాలని సమస్యలు వచ్చినప్పుడు వెంటనే కంటి వైద్యులను సంప్రదించాలని ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి కంటి డాక్టర్ జిల్లా అంధత్వ నివారణ పథకం ఇంచార్జ్ శర్మిళ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మంగళవారం గ్లోకోమా (నీటి కాసులు) వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కళ్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కంటి పరీక్షల అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సూపరిండెంట్ డాక్టర్ శేషారత్నం, ఆర్ఎంఓ డాక్టర్ ఉషా సుందరి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ శేషారత్నం మాట్లాడుతూ షుగర్ వ్యాధిగ్రస్తులు వృద్ధులు కంటి విషయంలో ముందస్తు నీటి కాసులు ఏ మేరకు ఉన్నాయో పరీక్షలు నిర్వహించి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, కొళాయి పనులు, ఖాళీ స్థలాల పనులు బకాయిలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమిషనర్ సి.గంగాప్రసాద్ కోరారు. తన కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి [illegible] మున్సిపల్ పరిధిలో భవిష్యత్తులో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

కొనసాగుతున్న ప్రజా చైతన్య యాత్రలు

ముత్తుకూరులో..

ప్రజాశక్తి-ముత్తుకూరు
సిపిఎం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా 4వ రోజు మంగళవారం ముత్తుకూరు మండలంలోని తాళ్లపూడి, మిక్స్‌డ్‌కాలనీ అరుంధతీయవాడలో సిపిఎం నాయకులు ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, మండల కమిటీ సభ్యులు షేక్ మస్తాన్ షా, బ్రహ్మదేవి మోహన్ రావు, మన్నే పద్మమ్మలకు స్థానిక ప్రజలు తాళ్లపూడి మిక్స్‌డ్‌కాలనీలోని సమస్యలు తెలియజేశారు. ఇంటి పన్నులు తగ్గించాలని, కరెంట్ ఛార్జీలు తగ్గించాలన్నారు. పరిశ్రమల ద్వారా వెలువడే కాలుష్యాన్ని అరికట్టాలన్నారు. మంచినీటి కొళాయిల్లో వస్తున్న బురద నీరు రాకుండా చూడాలన్నారు. భారత్ పెట్రోలియం పైప్‌లైన్‌ను వ్యతిరేకించాలని, పెన్షన్లు ఆధార్ కార్డు రేషన్ కార్డులు ఇంటి స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని, మత్స్య కార్మిక ప్యాకేజీ బ్యాలెన్స్ ఇవ్వాలని, పొల్యూటర్స్ పే ప్రకారం కుటుంబానికి 25 కేజీల బియ్యం రూ.3వేల నగదు ఇవ్వాలని సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర దృష్టికి తాళ్లపూడి గ్రామస్తులు అనేక సమస్యలు తీసుకువచ్చారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని 18వ వార్డులో మంగళవారం రెండవ రోజు సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. 18వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల వద్ద సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కొత్తగా పెళ్లి అయిన వారికి రేషన్ కార్డు లేవని, అలాగే భర్తలు కోల్పోయిన కొంతమంది మహిళలకు సంవత్సరం అయినప్పటికీ పెన్షన్లు రాలేదని, ఇతర సమస్యలను తెలిపారన్నారు. అనంతరం కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ అర్హులేని ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, వినుకొండ పద్మ, సుమతి, రమణయ్య, గంధళ్ల పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో...

ప్రజాశక్తి-కోవూరు : సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా చైతన్య యాత్ర నాలుగవ రోజు మంగళవారం పోతిరెడ్డిపాలెం సచివాలయం వద్ద నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దబ్బాయి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారానికి రాకముందు 50యేళ్లు నిండిన వారందరికీ పెన్షన్లు ఇస్తామని వాగ్దానం చేసి గద్దెనెక్కి 10 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఒక్క పెన్షన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్నానది పక్కన ప్రవహిస్తున్న పోతిరెడ్డిపాలెం తిప్ప వద్ద గిరిజన కాలనీలో మంచినీటి ఇబ్బందులు ఉన్నాయని ఇదే పంచాయతీలో గతంలో కోట్ల రూపాయలతో మంచినీటి మండల పైలట్ ప్రాజెక్టు నిర్మించిన మరమ్మతులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా ఉందని, ఈ పైలెట్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తే పోతిరెడ్డిపాలెమే గాక పడుగుపాడు, కోవూరు పంచాయతీలకు కూడా మంచినీటి కొరత తీర్చే అవకాశం ఉందన్నారు. గ్రామంలో రేషన్ బియ్యం బండి ద్వారా బియ్యం పేదలకు అందించడం లేదని కోవూరు తహశీల్దార్ దృష్టికి ఈ విషయం తీసుకుపోయినా పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు సిపిఎం గుర్తించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, అఫ్రోజ్ అహ్మద్ నూకలపాటి మోహన, మణి వర్మ, సురేష్, యస్దానిభాషా, ఊటుకూరు రమణయ్య, పాకం శ్రీనివాసులు, రత్నమ్మ, విజయమ్మ, కాకి నరసయ్య, షేక్ ఛాన్‌బాషా, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరులో..

ప్రజాశక్తి-కొడవలూరు : ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా అటు కూటమి ప్రభుత్వం.. ఇటు వైసిపి ప్రతిపక్షం.. రెండూను కుర్చీలు కోసం కుస్తీలు పడుతున్నారని సిపిఎం నాయకులు గోనె దయాకర్ చెప్పారు. ఆయన మంగళవారం మండలంలోని యల్లాయపాలెంలో నిర్వహించిన ప్రజా సమస్యల చైతన్య యాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 9 నెలల పాలనలో విఫలమైందన్నారు. మండలంలో ఎన్నో సమస్యలు ఉంటే వాటిని పట్టించుకోకుండా విరు పార్టీలు వ్యక్తిగత దోషములకు పరిమితమైందన్నారు. ఇఫ్కో భూములలో పరిశ్రమల స్థాపించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. మండలంలో 8 రోజులు కంపెనీలు ఉన్నాయని వాటి ద్వారా వాతావరణం కాలుష్యం ఏర్పడి వాసన వస్తుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు కల్పించడంలో విఫలమైందని దానికి కారణం కేంద్రం షరతులే అని విమర్శించారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్రాన్ని ప్రశ్నించకుండా మోడీ సంక ఎక్కుతున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూలోకం కాంతారావు, మస్తాన్ భాషా, నరసింహులు, దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 18వ వార్డులో మంగళవారం శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ స్కూల్, కొత్త శివాలయం స్ట్రీట్, గిరిజన కాలనీ, బీసీ కాలనీలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. సిపిఎం నాయకులు అక్కడ ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు సిపిఎం నాయకులకు తెలుపుతూ కరెంటు బిల్లులు చాలా ఎక్కువ వచ్చాయని ఇంకా ఇంటిలో ఇద్దరు ముగ్గురు నివాసాలు ఉండే పరిస్థితి కూడా ఉందని, ఇళ్ల స్థలాలు లేవని పెన్షన్లు, రేషన్ కార్డులు లేనివారు కూడా కొంతమంది ఉన్నామని అక్కడ ప్రజలు తెలిపారు. ముఖ్యంగా గిరిజన కాలనీలో మున్సిపాలిటీ వాటరు సరఫరా కావడం లేదని, రెండు రోజులకు ఒకసారి ట్యాంకరు వచ్చి పోస్తేనే నీళ్ళని అవి కూడా తాగేదానికి పనికిరావన్నారు. తాగు నీళ్ల కోసం చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. రోడ్ల వెంబడి పిచ్చిచెట్లు పెరిగి, చీకటి పడితే పాములు బెడద ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో ఇళ్లలోకి కూడా వస్తున్నాయని ప్రజలు సమస్యలను సిపిఎం నాయకులకు తెలిపారు. పెరిగిన నిత్యావసర ధరలు కరెంటు చార్జీలు, ఇంటి పన్నులు కట్టలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని తెలిపారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల అప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజలు ఐక్యంగా పోరాడాలన్నారు. పోరాటాలకు సిపిఎం మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమాల్లో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, జి.మధు సుధన రావు, నాయకులు ఎస్‌కె.అమీర్ బాషా, బి.రమణయ్య, కె.చెన్నయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరురూరల్‌లో..

ప్రజాశక్తి-నెల్లూరు : సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 4వ రోజు మంగళవారం జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా పొట్టేపాలెం గ్రామంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రిప్పర్లతో తోలేందుకు సిద్ధం చేసిన ఇసుక డంపింగ్ ను పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ మాట్లాడుతూ పొట్టేపాలెం ఇసుక రీచ్ నుంచి ప్రతిరోజు రాత్రి సమయాల్లో వందలాది ట్రిప్పర్లతో ఇసుక బయట రాష్ట్రాలకు వెళుతుందని, లక్షల రూపాయలు అక్రమార్కులకు వెళుతుందని, వెంటనే దానిని అరికట్టాలని సంబంధిత అధికారులను కోరుతున్నామన్నారు. అలాగే పొట్టేపాలెంలో ప్రాణాలను హరిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారిన దొంగ తూముకి ఇరువైపులా రక్షణ గోడలను ఏర్పాటు చేయాలని, ప్రతినిత్యం నెల్లూరు చెరువు నీళ్లు పొట్టేపాలెం కలుజు గుండా ప్రమాదకరంగా ప్రవహిస్తుండంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వెంటనే పొట్టేపాలెం కలుజుపై హైలెవెల్ వంతెన నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. పొట్టేపాలెం సెంటర్‌లో ప్రధాన రహదారిపై ప్రతిరోజు తిరిగే వాహనాలతో పాటు, ఇసుక రీచ్ నుంచి వందలాది ట్రాక్టర్లు తిరుగుతున్నాయని, టిసిఎస్ అయాన్ ఎగ్జామ్స్ సెంటర్ ఉన్నందు వల్ల వందల మంది విద్యార్థులు రోడ్డుపైన తిరుగుతున్నారని, దాంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సెంటర్‌లో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి రోడ్డుపై తిరిగే వారికి ప్రమాదాలు జరక్కుండా కాపాడాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండలం కమిటీ సభ్యులు ఎంవి రమణ, ఎడవల్లి రమణయ్య ముత్యాల నాగయ్య, పర్చూరు ప్రభాకర్ ఎస్‌కె అబ్దుల్లా, విరువూరు వెంకటరమణయ్య, శ్రీపతి వెంకట శేషయ్య, పసల వెంకటరమణయ్య, రాజా కాకాని. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-జలదంకి
ఉద్యమాల నిర్వహణతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి పేర్కొన్నారు. జలదంకి రామాలకుంట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో మంగళవారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలు తమకు పనికి దగ్గ వేతనం రావడం లేదంటూ ఆయన ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి ప్రస్తుతం కల్పిస్తున్న వందరోజులు పని తమ అవసరాలు తీర్చడం లేదంటూ వాపోయారు. కార్మికులు కర్షకులు సమస్యలు పరిష్కార కోసమే తాము ఉద్యమాలు చేపట్టి ఎన్నో సమస్యలు పరిష్కరించామన్నారు. అందులో భాగంగా ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించేలా పనికి తగ్గ వేతనం చెల్లించేలా తదితర డిమాండ్లతో బుధవారం జరగబోవు ధర్నాను విజయవంతం చేయాలని ఆయన వారికి తెలియజేశారు. ప్రతి ఒకకూలి ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేస్తే ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. అలాగే ఈ ధర్నాకి రాష్ట్రస్థాయి ఉపాధి హామీ అధికారి వస్తున్నారని వారికి సమస్యలను డిమాండ్లను విన్నవించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఖాజాబీ, సుశీలమ్మ, సేనమ్మ, అచ్చయ్య, కుట్టుబోయిన తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

మామిడి పూతను పరిశీలిస్తున్న అధికారులు

మామిడి తోటలో పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
మండలంలోని అప్పారావుపాలెం గ్రామంలో మంగళవారం ఆత్మకూరు ఉద్యాన అధికారి సిహెచ్ రాజశేఖర్ మామిడి తోటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో అధిక ఉష్ణోగ్రతలు వల్ల నల్లతామర పురుగులు ఉధృత్తి ఎక్కువ అవుతుందని వీటి నివారణకు బులుగు, తెలుపు జిగురు ఆకర్షక అట్టలను ఎకరాకు 30–40 పెట్టు కోవాలన్నారు. మామిడి తోటల్లో సరైన నీటి యాజమాన్యం చేసుకోవాలని తెలిపారు.



గర్భిణులకు సిరప్‌లు అందజేస్తున్న దృశ్యం

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి
ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకంలో భాగంగా డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సర్వాయపాలెం పి.హెచ్.సి.లో మంగళవారం గర్భిణులకు, బాలింతలకు డాక్టర్ పి.ప్రతిమ, డాక్టర్ లక్ష్మీ మాధురి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, పి.హెచ్. ఎన్.శోభారాణి, సూపర్‌వైజర్ శాంతమ్మ, ఎఎన్ఎమ్‌లు, గర్భిణులు, బాలింతలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ పి.ప్రతిమ మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మాతృ మరణాలు, శిశు మరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశం అని, తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని అనేక వైద్య సలహాలు ఇచ్చారు. డాక్టర్ రామ్ సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. అనంతరం డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ లింగవివక్షత ఉండరాదని అవగాహన కల్పించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పోలిక్ సిరప్ కాల్సియం పంపిణీ చేశారు.

ఈవీఎంలతోనే బిజెపి చలామణి

కాంగ్రెస్‌నేత, మాజీఎంపి చింతా మోహన్ ఘాటు వ్యాఖ్యలు

ప్రజాశక్తి-కావలి
భారతదేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు చేసిందేమీ లేదని, ఈవీఎంల టాంపరింగ్‌తోనే ఈ దేశంలో బిజెపి చలామణి అవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి చింతా మోహన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కావలి పట్టణంలోని స్థానిక "జర్నలిస్ట్ క్లబ్"లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ 11యేళ్ల పాలనలో పేద ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. పదివేల డ్రెస్సులు కుట్టించుకుని, నాలుగు పూట్ల దుస్తులు మారుస్తూ చలామణి అవుతున్నారన్నారు. ఆయన దుస్తుల ఖరీదు రూ.100 కోట్లు అవుతుందని అది ప్రజల సొమ్ము అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం ఎన్నో సంస్కరణలు తెచ్చిందన్నారు. ఉపాధి హామీ, ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్లు, ఒబిసి రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అని అన్నారు. అలానే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని ప్రజలు కాంగ్రెస్ పార్టీపై సానుభూతి వ్యక్తం చేస్తున్నారని, 2027లో రాబోయే జమిలీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన జోస్యం చెప్పారు. అలానే జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా అడగడంలో ఆయనకు కనీసం సిగ్గు అయినా లేదన్నారు. ఆయన తండ్రి పేరు అడ్డంపెట్టుకుని వేలకోట్లు సంపాదించారని, గత ఐదేళ్లలో కూడా డబ్బే సంపాదనే ధ్యేయంగా పనిచేశారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్ మూసివేసి ఆ నిధులను దుర్వినియోగం చేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అలానే ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మితిమీరిన హామీలు ఇచ్చి, అమలు పరచలేక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మందుబాబుల డబ్బులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానాలలో విహరిస్తూ ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఆయన ఇచ్చిన హామీలకు మహిళలు ఉచిత బస్సు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి దాపరించిందన్నారు. అలానే అమరావతి రాజధానికి రూ.60 వేల కోట్లు ఖర్చు పెడతామని చెప్పడం ఏమిటని మొత్తం అమరావతిలోనే ఖర్చు పెడితే మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలకు కూడా అభివృద్ధిని వికేంద్రీకరించాలని ఆయన కోరారు. ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్లు కూడా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చి, ప్రయోజనాలు కల్పిస్తే, నేడు ఎస్‌సి, ఎస్‌టి స్కాలర్ షిప్పులు అందక విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం రాజకీయాలలో డబ్బు సంచులు ఉన్నవారికి ఎంఎల్‌ఎ టికెట్లు ఇస్తున్నారని, తద్వారా వారు గెలిచిన తర్వాత తిరిగి డబ్బులు సంపాదించుకునేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజాసేవను విస్మరిస్తున్నారన్నారు. తద్వారా ప్రజలకు సేవలు చేసే వ్యక్తులు దూరమవుతున్న పరిస్థితి కూడా ఉందన్నారు. ఈ మార్పు ను రాజకీయ పార్టీలు గమనించాలని తెలిపారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపి చింతా మోహన్

కొనుగోలు కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండలంలోని శ్రీకొలను గ్రామపంచాయతీకి సంబంధించిన సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రత్యేక అధికారి పంచాయతీరాజ్ శాఖ ఎస్‌ఇ పి.అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు భరోసా కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూటమి ప్రభుత్వము అందించే మద్దతు ధర ప్రకారం ప్రతి గింజ అమ్ముకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ పంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చాలా ఆలస్యంగా ప్రారంభించారని, ఇప్పటికే 60శాతం ధాన్యాన్ని రైతులు దళారీలకు అమ్ముకొని తీవ్ర నష్టాన్ని చవిచూశారని, పుట్టికి కేవలం రూ.18వేల వంతున మాత్రమే తీసుకొని, భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వారు ఒక పుట్టికి రూ.19,200 అందిస్తుంటే అతి తక్కువ ధరకే దళారీలకు అమ్ముకుని మోసపోయామని, రానున్న కాలంలో ఇది పునరావృతం కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని పత్రికాముఖంగా వాపోయారు. అంతేకాకుండా పురుగుల మందును సైతం ప్రభుత్వం వారి రైతులకు సబ్సిడీ రూపంలో అందించాలని రైతులేమి పెద్దపెద్ద చదువులు చదువుకోలేదని కావున ఈ అంశాన్ని గుర్తు పెట్టుకొని, ప్రభుత్వం వారే సరైన సమయంలో ఏయే పురుగుల మందులు వాడాలో రైతులకు సూచించి అందించాలని వేడుకొన్నారు. దానికి ప్రత్యేక అధికారి స్పందిస్తూ మీరు చెప్పిన ప్రతి అంశాన్ని ప్రభుత్వం వారికి తెలియజేసి, త్వరితగతన రానున్న కాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, పురుగుల మందును అందించేందుకు తగు సూచనలను రైతులకు తెలియజేస్తామని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఎంపిడిఒ ప్రసన్నకుమారి, ఎఇఒ కె.చిరంజీవి, సిఇఒ ఎస్ రమేష్ రెడ్డి, విఎఎ టి.తులసి, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఇ అశోక్‌కుమార్

ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-సంగం
సంగంలోని ప్రభుత్వ ఇళ్ళ కాలనీలలో మంగళవారం హౌసింగ్ ఇఇ మోహన్‌రావు సందర్శించి, కాలనీల్లో నిర్మాణాల నాణ్యతను పరిశీలించారు. ఇంటి నిర్మాణాలు నాణ్యతతో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ఫేజ్‌లో మంజూరైన లబ్ధిదారుల ఇళ్ళకు ప్రభుత్వం అదనంగా ఎస్‌సి, బిసిలకు రూ.50 వేలు, ఎస్‌టిలకు రూ.75 వేలు మంజూరు చేసిందని తెలిపారు. లబ్ధిదారులు ముందుకు వచ్చి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. పూర్తైన ఇళ్లు జూన్ 12న సిఎం ప్రారంభిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఇ గౌస్ మొహిద్దీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దుత్తలూరు : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పోస్టర్‌ను మంగళవారం మండల అధ్యక్షులు దుంపలగడ్డ రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 14న పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు.

In The Court of The principal Civil Judge (Junior Division), Kavali.

I. A. No. 388 /2022
O.S NO. 346 /2022

Between :
Thalacheru Prasanthi
and 2 others - వాదులు
Vs
Kommi Ramadevi
and 3 others - ప్రతివాదులు

To,
D4) **పాటిబండ్ల అశ్వని,** W/o **ఓంకార్,**
D/o **కొమ్మి సుబ్రహ్మణ్యం,**
వెస్ట్ గుడ్లదొన గ్రామం, కలిగిరి మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈ నంబరున వాది మీపై దావా దాఖలు చేసుకొని ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తేది: 26-03-2025** కి వేసివున్నారు. కావున మీరు ఆ దినం **పగలు 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరుగాని, మీ వకీలు ద్వారాగాని హాజరై, మీకు గలఅక్షేపణలుతెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించ బడును.

వాయిదా తేది: 26-03-2025.

ఇట్లు,
గొట్టిపాటి మనోరమ, M.A., L.L.M.,
వాదుల తరుపున్యాయవాది,
కావలి. సెల్: **9490777138.**

పేద విద్యార్థినికి ఆర్థికసాయం



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వెంకటస్వప్నకు పామూరు మానవతా సంస్థ రూ.10500 అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి మండలం వెంకట్రావుపల్లికి చెందిన ఈర్ల వెంకట స్వప్న చిన్నవయసులో తల్లిని కోల్పోయి ఇటీవల తండ్రి కిడ్నీ వ్యాధితో చనిపోవడంతో గొల్లపల్లి గ్రామంలోని తన పెద్దమ్మ ఇంట్లో నివాసముంటూ విరువూరు పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తుందన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు ఆమె ఆర్థిక ఇబ్బందిని తమ వద్దకు తీసుకురాగా విద్యార్థినికి ఆర్థికసాయాన్ని అందజేశామన్నారు. కార్యక్రమంలో మనోత కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వర రెడ్డి, కోశాధికారి తోట రమేష్, పాలక తిరుపతిరెడ్డి, కాకు నాగేశ్వరరావు,ముక్కు తిరుపతిరెడ్డి, దొడ్డ మాల్యాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట
మండలంలోని మంగమూరు, నాగులవరం ప్రభుత్వ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు దాతలు కాలువ సాయికృష్ణ, పవన్ కుమార్, రామకృష్ణ సహకారంతో సమాజ సేవకర్త బొద్దుకూరి నారాయణరావు పరీక్షా సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా బొద్దుకూరి. నారాయణరావు మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలోకి వచ్చి పదిమందికి సహాయం చేసే విధంగా జీవనాన్ని, మలుచుకోవాలని చదువుచెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు, సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ, కృతజ్ఞతా భావంతో మెలగాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పౌండేషన్ సభ్యులు మర్లపాటి లక్ష్మీ ప్రసాద్‌బాబు, బలిచాట్ల శ్రీకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-కోవూరు

కొడవలూరు ఎస్ఐ కోటిరెడ్డి అడ్వకేట్ పట్ల అనుచితంగా ప్రవర్తించారని కోవూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సలీంబాషా , స్టాలిన్ బాబులు తెలిపారు. దానికి నిరసనగా లాయర్ చెన్నయ్యకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .కోవూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో పోలీసు స్టేషన్లలో లాయర్ల పట్ల ఎంతో హుందాగా ఉంటారన్నారు. జిల్లాలోనే కొడ వలూరు పోలీస్ స్టేషన్ కి ప్రత్యేకత కనిపిస్తుం దన్నారు.లాయర్లనే బెదిరిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటన్నారు .మా లాయర్ చెన్నయ్య వారికీ సంబంధించిన క్లైంట్ హార్ట్ పేషంట్ అయివుంటే చెన్నయ్యకు ఫోన్ చేయడం జరిగిందన్నారు .అందుకోసమే అక్కడకు వెళ్లడం జరిగిందన్నారు .ఆసమయంలో ఎస్ఐ కోటి రెడ్డి దురుసుతనంగా వ్యవహరించి చెన్నయ్యపైన కేసుపెట్టి లోపలేయండి అని చెప్పడం దారుణమన్నారు.జిల్లాపోలీస్ అధికారులు ఈవిషయంలో చొరవచూపి న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. అనంతరం న్యాయవాది చెన్నయ్య మాట్లాడుతూ ఎస్ఐ కోటి రెడ్డి వ్యవహారశైలి మంచిది కాదన్నారు.తాను కాలక్షేపానికి స్టేషన్ కి పోలేదన్నారు. తమ క్లైంటు హార్ట్ పేషంట్ కావడంతోనే వెళ్లానే తప్ప మరేమిలేదన్నారు.ఎవరి మెప్పుకోసం అలచేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు .ఇదే పరిస్థితి కొనసాగితే సమాజం ఎటుపోతుందో అర్థం కావడంలేదన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జక్కా శేషమ్మ, జివిఎస్ ప్రసాద్, వీరేంద్ర, సునీల్ కుమార్, తిరుమలేష్, మధుసూదన్ రావు, చంద్ర మోహన్ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న దృశ్యం

పసతి గృహంలో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు

స్థానిక సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయంలో ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరైన పనులకు సంబంధించి మంగళవారం ఆ శాఖ ఎఇ చంద్రశేఖర్ నిశిత పరిశీలన చేపట్టారు. ప్రధానంగా ఈ వసతి గృహాల్లో ప్రభుత్వం సూచించిన మేరకు ఏయే పనులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన నిశిత పరిశీలన చేపట్టారు.

ప్రధానంగా విద్యార్థులకు. సంబంధించి తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయాల కల్పన ఉండాలన్నారు. ఈ సందర్భంగా చేపట్టే పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎఎస్‌డబ్ల్యు తిరుపతయ్య, యువతకి పలు విషయాలు తెలియజేశారు. కార్యక్రమంలో సంక్షేమాధికారులు నాగరాజు, పద్దు , సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిహెచ్ఒలకు ప్రమోషన్లు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న ఎంపి హెచ్వోలకు సిహెచ్ఒలుగా ఉద్యోగోన్నతి కల్పించడానికి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ పద్మావతి కౌన్సిలింగ్ నిర్వహిం చారు. మంగళవారం నిర్వహించిన కౌన్సిలింగ్లో జిల్లాలో మర్రిపాడు ఎం పి హెచ్ ఇఒగా పనిచేస్తున్న కె కొండారెడ్డికి సిహెచ్ఓ పీపీసీ దగదర్తికి, చాకిచెర్ల పీ హెచ్ సీలో ఎంపీహెచ్ఓగా పనిచేస్తున్న జీవీ వి ప్రసాద్ రావు ప్రకాశం జిల్లా పీహెచ్సీ జరుగుమల్లికి సిహెచ్ఓ గా నియమిస్తున్నట్లు ఉత్తరులు జారీ చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి సుజాత పేర్కొన్నారు.

కాటా వేసి కొనుగోలు చేయాలి



కాటాను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు

నెల్లూరు సబ్ డివిజన్ పరిధిలో అన్ని ఎండియు వాహనాలు సకాలంలో లీగల్ మెట్రాలజీ ద్వారా తూకాలు పరిశీలించి దానికి సంబంధించిన లీగల్ మెట్రాలజీ స్టాంప్ వేసుకోవాలని లీగల్ మెట్రాలజీ సిఐ ఎస్కె రియాజ్ అహ్మద్ అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయంలో ఎండియు వాహనాలకు సంబంధించి రేషన్ బియ్యం కాటాలు పరిశీలించి వాటికి సీల్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా అన్ని వాహనాలను పరిశీలించి లీగల్ మెట్రాలజీ ద్వారా సీల్ వేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో కోవూరు, బుచ్చి ప్రాంతాల్లో బియ్యం అమ్మే దుకాణదారులు 25 కేజీలకు గానూ బస్తాల్లో 23 లేదా 24 కేజీలు మాత్రమే ఉంటున్నాయన్నారు. అటువంటి షాపులు తనిఖీ చేసి 60 లక్షల మేర ఆయా షాపుల నుంచి కాంపౌండ్ ఫీజు కట్టించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని 25 కేజీల బియ్యం బస్తా తీసుకునే కొనుగోలుదారులు తప్పనిసరిగా దానిని కాటా వేయించి తీసుకోవాలన్నారు. అటువంటి షాపులను మరలా ఆకస్మిక తనిఖీలు చేపట్టి మరలా అదే ప్రక్రియ వారు చేపడితే అటువంటి పాపులపై భారీ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

పన్నులు వసూళ్లు చేయండి



మాట్లాడుతున్న కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, మొండి బకాయిదారుల నుంచి పన్నులను వసూలు చేయాలని కమిషనర్ సూర్యతేజ రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. రెవెన్యూ విభాగం, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పన్ను బకాయిదారులు ఈ నెల చివరిలోపు బకాయిలు మొత్తం చెల్లించేలా కషి చేయాలని సూచించారు. రెవెన్యూ వసూళ్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యదర్శులను కమిషనర్ అభినందించారు. మార్చి నెలలో పన్ను వసూళ్లలో ఉన్నత లక్ష్యాలను సాధించిన పదిమంది అడ్మిన్ కార్యదర్శులకు ప్రోత్సాహ కాలను అందిస్తామని ప్రకటించారు.ఈ నెల చివరి నాటికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించని వారికి, తక్కువ శాతం వసూలను చేపట్టిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఖాళీ స్థలాలకు పన్నులు విధించేందుకు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మార్కెట్ విలువను తెలుసుకుని దాని ప్రకారంగా ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి పన్నులను వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో యువతకు అన్యాయం

ప్రజాశక్తి- విడవలూరు

వైసిపి పాలనలో యువతకు అన్యాయం చేసిందని రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి సత్యం రెడ్డి అన్నారు. మంగళవారం జగన్ మోహన్ రెడ్డి మీరు అధికా రంలో ఉన్నప్పుడు యువతకు ఏ ఒక్క రోజైనా ఏ ఒక్క ఉద్యోగమైనా కల్పించారా అని అన్నారు.నేడు మీకు ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేశారన్నారు. కేవలం 11 సీట్లకే పరిమితం చేస్తే సిగ్గు లేకుండా యువతను తప్పుదోవ పట్టించడానికి తిరిగి ప్రయత్నించడం తగదన్నారు.అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సంవత్సరానికి 2 లక్షల 70 వేల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగులకు మొండి చేయి చూపించింది వైసిపి ప్రభుత్వం కాదా అని అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో ఏ ఒక్కసారైనా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేశారా అని ప్రశ్నించారు.కనీసం ఒక్క సంవత్సరమైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారా, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి వెళ్లింది నిజం అన్నారు.కల్లిబొల్లి మాటలు వినడానికి యువత ప్రజల సిద్ధంగా లేరని తెలిపారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలో 17వ తేదీ నుండి జరగబోవు హాజరయ్యే బాల బాలికలకు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి మంగళవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. "పరీక్షల్లో బాగా చదవండి- బాగా రాయండి" అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లాలోని ప్రతి ట్రావెలర్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులలోని పరీక్షలు అంటే భయాన్ని పోగొట్టి వారిలో ఆత్మస్థైరాన్ని నింపే విధంగా, ఉద్యోగులుగా "మేమున్నాం" అనే భరోసానిచ్చే విధంగా ఈ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ఇందుకూరుపేట ప్రిన్సిపల్ ఏ జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రతేడాది గిరిజన ఉద్యోగుల సంఘం వారు పరీక్షా సామగ్రిని పంపిణీ చేయడం విద్యార్థులను 10వ తరగతి ఏం చదవాలో తెలియజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వారు చేస్తున్న కృషికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాటగిరి సుధాకర్ రావు మాట్లాడుతూ ఉత్తమమైన క్రమశిక్షణ ఉత్తమైన పౌరులుగా తీర్చిదిద్దు తుందని సంస్కారాన్ని నేర్పుతోందని ఇతరులకు సహాయపడే గుణాన్ని భవిష్యత్తులో గిరిజన సమాజానికి మేలు చేసే విధంగా తయారవ్వాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట వెంకటరత్నం మాట్లాడుతూ గిరిజన అభివృద్ధికి చదువే ఆయుదమని చదువుతూనే ఉన్నతమైన విలువలతో కూడినటువంటి జీవితాన్ని పొందవచ్చని ఉత్తమ జాతీయ పౌరులుగా కృషి చేసేందుకు వీలుంటుందన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన బాలబాలికలకు ప్రత్యేక పురస్కారాలు అందిస్తామని తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల శీనయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78,000 అవుతున్న నేటికీ గిరిజనులకి 52శాతం ఉన్నారని ప్రభుత్వ పథకాలు వీరికి అందడం లేదన్నారు. ప్రభుత్వాలు కళ్లు తెరిచి ఇలాంటి అభాగ్యులను ఆదుకుని సంక్షేమ పథకాలు అందుకునేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు తెలుసుకోవాలన్న చదువు అవసరమని మీరంతా ఉన్నత విద్య చదివి ఈ జిల్లాకి గర్వకారణం గా నిలుస్తారని కోరారు.

పని భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్రభుత్వం తమపై మోపుతున్న వివిధ రకాల సేవలతో అదనపు పని భారం పడుతుందని ఈ భారాన్ని తగ్గించా లంటూ మండలంలోని పంచాయతీ కార్యద ర్శులు మంగళవారం మండల కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీహరికి విన్నవించుకున్నారు. మండలం లోని పలు గ్రామాల కార్యదర్శులు తాము ఇప్పటికే గ్రామాలలో వివిధ రకాల పన్నుల వసూళ్లతో సతమతమవుతుంటే నూతనంగా ప్రభుత్వం సర్వేల పేరిట అదనపు పని భారాన్ని మోపడం సరికాదన్నారు.ఈ మేరకు స్థానిక మండలంలోని కార్యదర్శులు మం డల కార్యాలయంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు.

కరేడులో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు సచివాలయం బి రెండు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారులు బి.తిరుమల జ్యోతి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. పిఎం కిసాన్ సమస్యల గురించి రైతుల జాబితా తయారు చేయడం జరిగిందని తెలిపారు. వరి కోసిన అనంతరం పత్తి పైరు వేసే రైతులకు పత్తి పంటపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పోలుబోయిన. శ్రీనివాసులు, కల్కి మధుసూదన్ రెడ్డి, ఆళ్ల చిన్న సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు జి. మానస ప్రియదర్శిని, రైతులు, పాల్గొన్నారు.

"వ్యర్థాలతో కళాకృతుల నిర్మాణం" ప్రశంసనీయం

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం సుందరీకరణ పనుల్లో భాగంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం లాన్ లో " వేస్ట్ టు ఆర్ట్" ఆలోచనలతో నూతనంగా నిర్మించిన సింహం ఆకృతిని కమిషనర్ సూర్య తేజ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యర్థాలను తిరిగి వినియోగించేలా కళాకృతులను రూపొందించి, ప్రజల్లో చైతన్యం కల్పించడమే ధ్యేయంగా సుందరీకరణ పనులను చేపట్టామని తెలిపారు. "వ్యర్థాలతో కళాకృతులు" అంశంతో వాడిపడేసిన రబ్బర్ ముక్కలతో సింహం ఆకృతిని సృజనాత్మకంగా రూపొంది ంచారని ప్రశంసించారు.

రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-నెల్లూరు:ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో విద్యుత్తు శాఖ అధికారులందరూ బకాయిల వసూళ్లపై దృష్టి సారించి రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు కృషి చేయాలని విద్యుత్తు శాఖ ఎస్ఇ వి.విజయన్ ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులు, అకౌంట్స్ విభాగపు అధికారులకు సూచనలు చేశారు. మంగళవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన అధాకారులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సబ్సిడీతో ఆక్వా రైతులకు విద్యుత్ ను అందిస్తున్న ఇంకా బకాయిలు ఉంటున్నాయని వెంటనే వసూళ్లు చేయాలని ఆదేశించారు. సెక్యూరిటీ డిపాజిట్ లో మార్పు ఉండదని, ఒక కిలోవాటుకు 2 వందలు చెల్లించాలన్నారు. టెలీకాన్ఫరెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టెక్నికల్ (జిల్లా సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్) శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి. మురళీ పాల్గొన్నారు.